రోగులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.దుర్గారావుదొర వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. అంగర పిహెచ్‌సిని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు, గర్భిణులు, ప్రసవాల నమోదు, పిహెచ్‌సిలో అమలవుతున్న సేవలు, తదితర అంశాలపై ఆయన ఆన్ లైన్, ఆఫ్ లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆసుపత్రి రికార్డులు, ల్యాబ్, ఒపి, పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిసిఆర్.రామకృష్ణ, వైద్యాధికారి డాక్టర్ పిఎన్ఎస్ డి.రత్నకుమారి, వైద్య ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

వైద్యసేవలుఆన్‌లైన్లోపరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

నత్తనడకన నాడు-నేడు పనులు

- ముందుకు సాగని తరగతి గదుల నిర్మాణాలు
- రూ.14.14 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు
- శిథిలావస్థలో పాలతోడు పాఠశాల

ప్రజాశక్తి - మండపేట

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన 2వ విడత నాడు-నేడు పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఇందులో భాగంగా చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణాలు అనుకున్న రీతిలో ముందుకు సాగడంలేదు. మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 68 పాఠశాలలు ఉండగా మొదటి విడతలో 24 పాఠశాలలను ప్రభుత్వం ఇప్పటికే అభివృద్ధి చేసింది. 2వ విడతలో స్థానిక ఏడిద రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు 9 ఉన్నత, 28 మండల పరిషత్, 10 మున్సిపల్, 9 అంగన్‌వాడీ కేంద్రాలు మొత్తంగాను 57 పాఠశాలలకు సుమారు రూ.14.14 కోట్లతో అభివృద్ధి పనులను అధికారులు చేపట్టారు. వీటిలో ప్రధానంగా మేజర్, మైనర్ రిపేర్లతో పాటు డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, గ్రీన్ చాక్ బోర్డులు, ఫర్నిచర్, విద్యుత్ మరమ్మతులతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నారు.ఇప్పటికి వరకు ప్రభుత్వం రూ.4.30కోట్లను విడుదలచేసింది. వీటిలోరూ.2.92 కోట్లను ఖర్చు చేశారు.

రూ.8.11 కోట్లతో అదనపు తరగతుల నిర్మాణం

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాలల భవనాలు, పాఠశాలల విలీనం నేపథ్యంలో పెరిగిన విద్యార్థుల సంఖ్య, తదితర సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని మనబడి నాడు నేడులో భాగంగా సుమారు రూ.8.11 కోట్ల అంచనాలతో 22 పాఠశాలల్లో 71 అదనపు తరగతి గదుల భవనాల నిర్మాణ పనులు చేపట్టారు. పట్టణంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, గొల్లపుంత, సత్యశ్రీ సెంటర్లోని సర్దార్ శ్రీవేగుళ్ల వీర్రాజు, శ్రీగౌతమి మున్సిపల్ పాఠశాలలు, ద్వారపూడిలో జిల్లా పరిషత్ బాలిక, బాలుర ఉన్నత పాఠశాలలతో పాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వెలగతోడు, తాపేశ్వరం, కేశవరం, ఉన్నత పాఠశాలలు, ఏడిద, చిన్నద్వారపూడి, మెర్నిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఈ పనులు ప్రారంభమయ్యాయి. పునాదుల నుంచి నిర్మిస్తున్న ఒక్కొక్క తరగతి గది నిర్మాణానికి ప్రభుత్వం రూ.13.50 లక్షలు, మొదటి అంతస్తు అయితే రూ.12 లక్షల నిధులు కేటాయించింది. ప్రస్తుతం ఈ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 20 రోజుల్లో పాఠశాలలు తెరవనున్న నేపథ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చిన్న ద్వారపూడిలో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనం

పాలతోడులో తొలగించని పాఠశాల శిథిలభవనం

శిథిలావస్థలో పాలతోడు పాఠశాల

మండలంలోని పాలతోడు గ్రామంలోని దళితకాలనీలో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. ఈ పాఠశాల ప్రాంగణంలో రెండు భవనాలు ఉండగా ఒక భవనం సుమారు 50 సంవత్సరాల క్రితం, రెండవ భవనం 30 ఏళ్ల క్రితం నిర్మించారు. ఇందులో ఒక భవనం పూర్తిగాను రెండవ భవనం పాక్షికంగా శిథిలాస్థకు చేరుకున్నాయి. 30 ఏళ్ల నాడు నిర్మించిన భవనంలో ఒకే తరగతి గది, వరండా ఉంది. ఇక్కడే అన్ని తరగతులు నిర్వహిస్తున్నారు. మరో పక్క శిథిల భవనం నేటికీ తొలగించలేదు. ప్రస్తుతం ఉన్న భవనం కూడా పాక్షికంగా దెబ్బతినడంతో వర్షం నీరు కారుతోంది. ఒక స్తంభం పడిపోగా గోడలు బీటలు వారడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

పాలకులకు, అధికారులకు విన్నపాలు

గతంలో ఉపముఖ్యమంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇటీవల గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. ఆ సమయంలో స్థానికులు పాఠశాల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుతో పాటు అధికారుల దృష్టికి పాఠశాల పరిస్థితిని తీసుకెళ్లామని స్థానికులు తెలిపారు. అయినా ఎవరూ స్పందించలేదని తెలిపారు. మండలంలోని చిన్న ద్వారపూడి గ్రామంలో నిర్మిస్తున్న పాఠశాల భవనం నిర్మాణ పనులు పాఠశాల తెరిచే సమయానికి పూర్తి కాకుంటే ఎప్పటిలానే ఆగ్రామంలో గుడి చెంతనే ఉన్న గదిలోనే నిర్వహించాల్సి ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

పాలతోడు పాఠశాల్లో పెచ్చులుడుతున్న ప్రదేశాన్ని చూపెడుతున్న దృశ్యం(ఫైల్)

త్వరితగతిన పనులు పూర్తి చేస్తాం

పెరిగిన విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మనబడి నాడు నేడులో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం. పాలతోడు పాఠశాల సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాలు రాగానే చర్యలు తీసుకుంటాం.

- నాయుడు రామచంద్రరావు, ఎంఇఒ, మండపేట

తీర ప్రాంత రక్షణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలోతీరప్రాంత రక్షణకు చర్యలు చేట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్, కోస్టల్ సెక్యూరిటీస్ కమిటీ ఛైర్మన్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేపల వేట నిషేధం కొనసాగుతున్న కారణంగా ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు పడవలను అనుమతించరాదని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ షేక్ లాల్ మొహమ్మద్ కు ఆదేశించారు. నిషేధ సమయంలో ప్రభుత్వం మత్సకారులకు పరిహారం అందిస్తుందన్నారు. ఎవరైనా నిబంధ నలకు అతిక్రమిస్తే అలాంటి బోట్ల లైసెన్సును రద్దు చేయాలన్నారు. టూరిజం నిర్వహణలోని వినియోగించే బోట్లు కాకినాడ పోర్టు అధికారులు అనుమతులు జారీ చేయవలసి ఉంటుందని, అనుమతులు లేని బోట్లను విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కోస్టల్ సెక్యూరిటీ కమిటీలో ఉన్న వివిధ విభాగాలు పరస్పరం అవగాహన కలిగి ఉండి పూర్తి స్థాయిలో సమన్వయంతో పని చేయాల న్నారు. దేశీయ, విదేశీ పడవల సంచార సమయంలో తీర ప్రాంత లో ఉన్న రిలయన్స్, ఒ ఎన్ జి సి లాంటి సంస్థలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సర్వ సాధారణంగా సముద్రంలో చేపలు పట్టే సమయంలో మత్స్యకారులు ఆచూకీ లేకుండా పోతుంటారని అలాంటి సమయంలో కోస్తా తీర ప్రాంతంలో చేరితే వారి పట్ల అనుసరించే విధి, విధానాలు మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా చేపలు వేటకి వెళ్లే సమయంలో మత్స్యకారులు తప్పనిసరిగా బయోమెట్రిక్ కార్డులు ధరించ వలసి ఉండాలని, అవసరమైతే ప్లాస్టిక్ తో తయారు చేసిన ఆధార కార్డులు దగ్గర ఉండే విధంగా మత్స్యకారులలో అవగాహన కల్పించా లని కలెక్టర్ సూచించారు. ఏ గుర్తింపు కార్డు లేకుండా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా నియంత్రణ అధికారులు పర్యవేక్షించాలన్నారు. మెరైన్ పోలీస్ స్టేషన్లకు కావలసిన సిబ్బంది, కాషనరీ బోర్డులు, నైలాన్ తాడులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, మెగా ఫోన్స్ మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఓడల రేవు, అంతర్వేది పాలెం లో ఉన్న మెరైన్ పోలీస్‌స్టేషన్ లకు కాంపౌండ్ వాల్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్పి ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ మెరైన్ పోలీస్ స్టేషన్ విభాగం బలోపేతం అయ్యే విధంగా స్థానిక మత్స్యకారులతో కమిటీలు వేసి ఇతర శాఖలతో సమయం చేసుకుని భద్రతా పరంగా అన్ని చర్యలు చేపడతామన్నారు.. సమావేశంలో డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు మెరైన్ పోలీస్ స్టేషన్ అధికారులు, నేవీ, కస్టమ్స్, ఫిషరీస్, ఇం టిలిజెన్స్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - అంబాజీపేట

ఇరుసుమండలో కోనసీమ ఆహార నిధి మంగళవారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వీరంశెట్టి సతీష్, వీరంశెట్టి రాంబాబులు ప్రారంభించారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో బాటసారులకు చలివేంద్రాలు ఉపశమనం కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో చీకట్ల కిరణ్, క్రాంతి, దర్నాల ధన, సిడ్డబతుల రమేష్, రంకిరెడ్డి శ్రీనివాస్, రమేష్, వీరంశెట్టి వెంకటేశ్వరరావు,చంటి పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేసిన దృశ్యం

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి-మండపేట

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 28 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు జరగనున్నాయని ఉమ్మడి జిల్లాల ఆర్ఐఒ నరసింహం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఐఇఒ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా 14 స్టోరేజ్ పాయింట్లలో ప్రశ్నా పత్రాలను భద్రపరుస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 8107, ఒకేషనల్ విద్యార్థులు 1071, కాగా రెండో సంవత్సరం జనరల్ విద్యార్థులు 4105, ఒకేషనల్ విద్యార్థులు 974 మొత్తం 14,257 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలోనూ సిఇఒ, డిఇఒ ఉంటారన్నారు. ఉమ్మడి జిల్లాలో నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్, ఐదుగురు సిట్టింగ్ స్క్వాడ్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మండపేటలో స్థానిక ఏడిద రోడ్డులో ప్రభుత్వ జూనియర్ కాలేజ్, విద్యావికాస్, మండపేట పబ్లిక్ స్కూల్, ఆలమూరు రోడ్డులోని శ్రీ వైష్ణవి ఒకేషనల్ కళాశాలలో ఈ నెల 25 నుంచి 31 వరకు ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో పరీక్షలు జరగనున్నాయి.

సాయం అందజేస్తున్న గుడ్‌సీడ్‌ఫౌండేషన్ సభ్యులు

బాధితురాలికి 'గుడ్‌సీడ్' సాయం

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం.కిడ్నీ వ్యాధి సమస్యతో బాధపడుతున్న కొమరిగిరిపట్నం అంబేద్కర్ నగర్ కు చెందిన యల్లమిల్లి ఝాన్సీ కి గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం నియోజకవర్గం వైసిపి నాయకుడు కుంచే రమణారావు రూ.5వేల సాయం అందించారు. మంగళవారం గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా ప్రసాద్, కుంచే అర్జున్, పరమట రాజేష్, పోలినాటి భీమేష్, ధోనిపాటి రాంబాబు, జాన్‌లు ఈ సాయాన్ని బాధితురాలికి అందజేశారు. రమణారావుకు బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు దుస్థితిపై నిరసన

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు రోడ్డు దుస్థితిపై మంగళవారం మండల జనసేన నాయకులు జె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. లంక గమాలకు దగ్గర మార్గమైన ఈ రోడ్డును సిసి రోడ్డుగా ఆధునికీకరించాలని ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె. నర్సింహరావు, కె.నాగ్రేంద్ర, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువ నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయలో మంగళవారం పశుసంవర్ధక, సహకార శాఖ డిఆర్‌డిఎకు చెందిన వివిధ విభాగాల అధికారులతో జగనన్న పాల వెల్లువ నిర్వహణపై కలెక్టర్ హిమాన్షు శుక్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతో పాటు దళారుల దోపిడి వ్యవస్థను అరికట్టడం, ప్రయివేటు డెయిరీల పెత్తనం నివారించడానికి జగనన్న పాల వెల్లువ కేంద్రాలు దోహదపడతాయన్నారు. జూన్‌లో జిల్లాలో ప్రారంభించే విధంగా కార్యక్రమం జరుగుతుం దన్నారు. జిల్లాలో 147 బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు,157 ఆటోమేటివ్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు లక్ష్యంగా ఉన్నాయన్నారు. దీనిలో మొదటి దఫాలో 38 ఎంఎం సియులు, 28 ఎఎంసియులు మొదటి ప్రాధాన్యత క్రమంలో ఉన్నాయన్నారు. రెండు బియంసియులు వాడపాలెం, (కొత్తపేట మండలం) రాయవరంలో నిర్వహణ పూర్తి అయింది అన్నారు. వీటికి 35 కిలోమీటర్ల దూరంలో 200 గ్రామాలను గుర్తించామని వాటిలో పాల ఉత్పాదన సర్వే చేశారన్నారు. జిల్లాలో రోజుకు 91 వేల లీటర్ల పాల సేకరణ సేకరించి విధముగా అంచనాలు ఉన్నాయని వీటిని ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తే పాడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. పాల సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం లో భాగంగా ఆ సంస్థ ఆయా గ్రామాలను సందర్శించి తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. జగనన్న పాలు వెల్లువ విజయవంతం అయ్యేవిధంగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జెసి, పశుసంవర్ధక శాఖ, సహకార శాఖ, డిఆర్‌డిఎ, జెడ్‌పిసిఇఒలతో కూడిన కమిటీ జగనన్న పాల వెల్లువ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తు ఒదన్నారు. మండల స్థాయిలో మండల స్థాయి అధి కారులతో కమిటీ, గ్రామీణ స్థాయిలో గ్రామస్థాయి కమిటీ కార్యక్రమం విజయవంతంగా అయ్యేవిధంగా కృషి చేస్తుందన్నారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.జైపాల్ జగనన్న పాలవెల్లువ విజయ వంతం అయ్యే విధంగా కమిటీల నియామకం, డిఆర్‌డిఎకు చెందిన మహిళ గ్రూపులో అవగాహన కల్పించడం లాంటి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరం, బి.దొడ్డవరం గ్రామాల్లో వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు వాలంటీర్లను సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమములో చిట్టూరి రామకృష్ణ, బి.దొడ్డవరం సర్పంచ్ సిహెచ్.శివరామ సుబ్రహ్మణ్యం, తులా గోపాలకృష్ణ, ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వర్రావు, నగరం కార్యదర్శి తాడి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న వాలంటీర్లతో ఎంఎల్ఎచిట్టిబాబు

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సిఐ ఎం.దుర్గారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఫుట్ పాత్ ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించారు. పలు ఆక్రమణలను తొలగించారు. సిఐ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతోందని సామాన్యులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అదేవిధంగా రోడ్డు వెంబడి ఫుట్‌పాత్ ఆక్రమణలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్న సిఐ దుర్గారావు

దాతకు బాలబాలాజీ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

బాలబాలాజీ నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ శాశ్వత అన్నదాన నిధికి మంగళవారం సోంపల్లి వాసులు మానేపల్లి లక్ష్మీనారాయణ వారి కుటుంబం సభ్యులు రూ. 12 వేలు మంగళవారం విరాళంగా ఇచ్చారు. దాతలకు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీను, కొమ్ముల సూరిబాబు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారని ఆలయ ఇఒ డి.శ్రీరామ వర వరప్రసాదరావు తెలిపారు.

సృజనాత్మకతకు చిత్రలేఖనం దోహదం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొంది ంచుకొనేందుకు చిత్రలేఖనం దోహదపడుతుందని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్ అన్నారు. వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరంలో భాగంగా కపిలేశ్వరపురం శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయాధికారి దానేటి శివ కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వాతావరణ కాలుష్యం కారణంగా ప్రపంచ మానవాళికి జరగబోయే నష్టాలు, జల, వాయు, శబ్ద కాలుష్య నివారణ, చర్యలకు సంబంధించిన తదితర తదితర చిత్రాలను ఆయన తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సాయి ప్రసాద్, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ సతీష్, గ్రంథాలయ పాలకురాలు డి.శివకుమారి, ఉపాధ్యాయుని లక్ష్మి ,సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలను తిలకిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు

సమావేశంలో మాట్లాడుతున్న గోపాలస్వామి

'మహానాడు' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - ఆలమూరు

ఉమ్మడి గోదావరి జిల్లాల పరిధిలో వేమగిరిలో టిడిపి ఆధ్వర్యంలో ఈనెల 27, 28ల్లో జరిగే మహానాడును విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు పిలుపు నిచ్చారు. చొప్పె ల్లలో పార్టీ కార్యాలయం వద్ద సోమవారం వారి ఆధ్వర్యంలో పార్టీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన కొత్తపేటలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్య ంలో ఏర్పాటుచేసిన మాజీ సిఎం ఎన్‌టిఆర్ విగ్రహాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి టిడిపి శ్రేణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల రామకృష్ణ, నైనాల శ్రీరామ చంద్రమూర్తి, సక్కుమల్ల రాముడు, బల్ల హరి కృష్ణ, వానపల్లి పుల్లయ్య, ఆకుల అన్నవరం, అనుసూరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** వేమగిరిలో జరిగే మహానాడును విజయవంతం చేయాలని కొత్తపేట టిడిపి అధ్యక్షులు గుబ్బల మూర్తి పార్టీ శ్రేణులను కోరారు. ఆయన అధ్యక్షతన పార్టీ సమావేశం జరిగింది. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

కార్టూ'నిజం'

మరో వైపు ధరల వాత..!!

విద్యుత్ ఛార్జీల పెంపుపై టిడిపి నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆంధ్రప్రదేశ్‌లో విపరీతంగా పెరిగిన కరెంటు కోతలు, ఆపై విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా డాక్టర్‌బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సబ్‌స్టేషన్ల ఎదుట టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు.

అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో జగన్ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీల పెంపు, అప్రకటిత విద్యుత్తు కోతలను నిరసిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలు అల్లవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో విద్యుత్ ఛార్జీలు రూ.57 వేల కోట్లు వివిధ ఛార్జీల పేరుతో భారాన్ని అక్రమ మార్గంలో వినియోగదారులపై మోపుతోందని అన్నారు. అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయ కమిటీ నాయకులు వేగిరాజు వెంకట రాజు, టిడిపి నాయకులు పోతుల సుభాష్ చంద్ర బోస్, కాకిలేటి సూర్య ప్రకాశం, యాళ్ళ కాసుబాబు, ముత్తాబత్తుల రాంబాబు, ముత్యాల బాబి, కడలి వెంకటేశ్వరరావు, అడపా కష్ణ, తోట నరసింహరావు, పంపిరెడ్డి కాశి విశ్వేశ్వరరావు, మామిడి శెట్టి శ్రీరామ్, పశ్చిమాల ఏడుకొండలు, గెడ్డదా శ్రీను, నార్గన శ్రీనివాసరావు, రాసూరి రాంబాబు, గూడూరి పెదబాబు, యాళ్ల ఈశ్వరరావు, కాండ్రేగుల సత్య నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **అంబాజీపేట** విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అప్రకటిత విద్యుత్ కోతలు నిలిపివేయాలంటూ అంబాజీపేట టిడిపి శ్రేణులు మంగళవారం నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షకార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణిల ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ మిగులు విద్యుత్తు ఉండగా భారీ ఒప్పందాలతో బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేస్తూ వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అరిగెల బలరాంమూర్తి, దువ్వూరి సురేష్, జివి.రాఘవులు, బి. పెదబాబు, రావణం రాము, ఎన్‌వి.సుబ్బారావు, మందపాటి కిరణ్ కుమార్ అనిత, పెదపూడి శ్రీనివాస్, దొమ్మేటి శ్యామ్, కత్తుల బాబులు, మందా రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** విపరీతంగా పెరిగిన కరెంటు కోతలు,ఆపై విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రామచంద్రపురంలో నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు కడియాల రాఘవన్ శీలంవారి సావరం విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యుత్‌శాఖ డిఇ శ్రీధర్‌వర్మ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ గరికపాటి సూర్యనారాయణమూర్తి, టిడిపి పార్లమెంట్ అధికారి ప్రతినిధి కొమరిన వీర్రాజు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, పట్టణపార్టీ ప్రధానకార్యదర్శి నండూరి ఫణికుమార్, రెడ్డి నాగేంద్ర, పంపన శ్రీనివాస్ , కొసనా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** వైసిపి పాలనలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో ఉప్పలగుప్తం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోగా విద్యుత్ కోతలు పెరిగాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చిల్లా జగదీశ్వరి, వానపల్లిపాలెం సర్పంచ్ నల్లా బాబండి, తెలుగు రైతు మండల అధ్యక్షుడు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గొలకోటి చిన్న,నాయకులు చిక్కం పెద్దబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి శ్రేణుల ధర్నా

అల్లవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తల నిరసన

ఉప్పలగుప్తం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగి .. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం ఆర్‌బి పట్నం గ్రామానికి చెందిన భయ్యా సత్తిబాబు (34) పురుగుమందు తాగి చికిత్స పొందుతూ మంగళవారం మరణించాడని పోలీసులు తెలిపారు. మద్యానికి బానిసైన సత్తిబాబు జీవితంపై విరక్తి చెంది ఈ నెల 20న పురుగుమందు తాగాడన్నారు. వెంటనే అతనికి పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి అనంతరం కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఉన్నత చికిత్స నిమిత్తం చేర్పించారన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సత్తిబాబు మృతి చెందాడని తెలిపారు. అతని భార్య ఏసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వి.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేలపై దాడి ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని ఇర్రిపాక గ్రామ శివారున పామాయిల్ తోటలో రహస్యంగా కోడిపందేలు ఆడుతున్నట్లు మంగళవారం జగ్గంపేట ఎస్‌ఐకి వచ్చిన సమాచారం మేరకు ఎస్‌ఐ విద్యాసాగర్ తమ సిబ్బందితో కలిసి కోడి పందేలు ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద రూ 2,200 సీజ్ చేసినట్లు తెలిపారు. వీరిని బుధవారం పెద్దాపురం కోర్టులో హాజరు పరుస్తామని సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు.

అధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

అక్రమ గ్రావెల్ తవ్వకాలపై కేసు

వాహనాల సీజ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు, రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదుచేసి వాహనాలను సీజ్‌చేశామనిఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ అన్నారు. వివరాలు ఇవి.. మంగళవారం గోకవరం మండలంలోని రంపయర్రంపాలెంలోని అగ్రహారపు నాగమ్మ, భర్త అప్పారావుకు చెందిన సర్వే నెం 389/16లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు, రవాణా జరుగుతోందన్న సమాచారముతో విజిలెన్స్, రెవెన్యూ, గనుల శాఖ అధికారులతో ఆ ప్రాంతాన్ని ఆకస్మికముగా తనిఖీ చేశారు. సంబంధిత సర్వే నెంబర్ లో గ్రావెల్ అక్రమ తవ్వకాలు, రవాణా చేస్తున్న ఒక్క ఎక్స్కవేటర్, మూడు టిప్పర్లను అధికారులు గుర్తించారు. గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న ఒక్క ఎక్స్కవేటర్, మూడు టిప్పర్లను అడ్డుకుని గనులు, రెవెన్యూ సర్వేయర్లతో గ్రావెల్ తవ్విన గోతుల పిట్ వాల్యూమ్‌లను తీసుకుని తవ్విన గ్రావెల్ పరిమాణం 4,827 క్యూబిక్ మీటర్లుగా అంచనా వేశారు.. సదరు సర్వే నెం 389/16లో అక్రమ గ్రావెల్ తవ్వకాలను గుమ్మళ్లదొడ్డికి చెందిన మిర్తిపాటి వెంకట నాగ జ్యోతి స్వరూప్ నిర్వహిస్తున్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్న సుమారు రూ.36 లక్షల విలువ గల ఒక్క ఎక్స్కవేటర్, మూడు టిప్పర్ల లను సీజ్ చేసి అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న నిర్వాహకుడు, భూయజమాని, ఆపరేటర్లు, డ్రైవర్లపైనా, వాహనాల యజమానులపైనా ఆర్ఐ గోకవరం పీఎస్‌లో క్రిమినల్ కేసు నమోదు చేయలని ఫిర్యాదు చేశారు.ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్స్ లోవ కుమార్, వీరబాబు, రెవెన్యూ, గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి 21.5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రావులపాలెం సిఐ రజిని కుమార్ తెలిపారు. వివరాలుఇవి.. ర్యాలీకి చెందిన ఎం.శంకర్, వి.గణేష్, అమలాపురం చెందిన సిహెచ్.రాజు చెడు వ్యసనాలకు బానిసలై గంజాయిని విక్రయిస్తున్నారు. మంగళవారం లొల్ల లాకుల వద్ద జలవనరుల శాఖ చెందిన శిథిలావస్థకు చేరిన భవనంలో గంజాయిని దాచిపెట్టారు. మధ్యాహ్నం గంజాయిని బయట విక్రయించేందుకు తరలిస్తున్న సమయంలో సిఐ రజనీ కుమార్ తన సిబ్బందితో దాడి చేసి ముగ్గురు వ్యక్తులు వద్దనుంచిగంజాయిని స్వాధీన పరుచుకుని, అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్లు ఉన్నట్లు సిఐ తెలిపారు. ఆయన వెంట తహాశీల్దార్ మృత్యం జయరావు, ఎస్ఐ సిహెచ్.సుధాకర్ ఎఎస్ఐ ప్రసాద్, ఆర్ఐ భవాని తదితరులు ఉన్నారు.

కేక్ కట్ చేస్తున్న జగ్గంపేట ఎంపిపి నాగబాబు

ప్రజలు మెచ్చిన పాలనకు నాలుగేళ్లు పూర్తి

ప్రజాశక్తి - జగ్గంపేట

రాష్ట్ర ప్రజలు మెచ్చే విధంగా కొనసాగించిన పాలనకు నాలుగేళ్లు పూర్తయ్యాయని జగ్గంపేట ఎంపిపి అత్తులూరి నాగబాబు అన్నారు. వైసిపి పాలన మంగళవారం నాటికి నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా జగ్గంపేటలో వైసిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అత్తులూరి నాగబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబుకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో గండేపల్లి ఎంపిపిచల్లగాళ్ళ దొరబాబు, ఎంపిటిసిలు గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజ్, ఆకుల శ్రీధర్, నిలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, కొల్లు ఏసు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఆర్ఎఒ మునిస్వామికి వినతిపత్రం అందించిన కశిరెడ్డి కుటుంబీకులు

వెంకన్న దేవస్థాన భూవివాదంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - యానాం

దరియాలతిప్పలోని కోట్లాది రూపాయల విలువచేసే యానాం శ్రీభూ సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థాన భూమి వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం కెవిఎస్ రామయ్య అనే వ్యక్తి మరో ఫిర్యాదును ఆర్ఎఒ మునిస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా రామయ్య భూమికి సంబంధించిన వివరాలను విలేకరులకు తెలియజేశారు. వందేళ్ల క్రితం కశిరెడ్డి కుటుంబం పేరు మీద తన తండ్రి కీ.శే.కశిరెడ్డి సత్య వీర వెంకన్న (రాజా) పేరు మీద యానాం వెంకటేశ్వరస్వామి రథోత్సవం, శ్రీరాజరాజేశ్వరీ సమేత రాజేశ్వరస్వామి (శివాలయం) రథోత్సవం, తొలి ఏకాదశ పూజలను, ఉత్సవాలను తమ కుటుంబం తరపున నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం తమ పూర్వీకులైన కశిరెడ్డి కుటుంబీకులు దరియాల తిప్ప అడివిపొలంలో కొంత వ్యవసాయ భూమిని దేవస్థానానికి ఇచ్చినట్టు తెలిపారు. తాను, తన తండ్రి బ్యాంకులో ఉద్యోగాలు కావడం వల్ల విధుల నిమిత్తం వివిధ రాష్ట్రాలలో ఉన్నామని తెలిపారు. దీనిని అసరాగా తీసుకుని కొంతమంది ఆ భూమిని అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తన అన్న సోదరుల కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా వారిపేర దొంగ సంతకాలు తీసుకుని, తద్వారా అమ్మకపు అగ్రిమెంట్లు పొంది ఆ భూములను ఇతర కంపెనీలకు లక్షలాది రూపాయలకు లీజుకు ఇచ్చినట్టు తెలిసిందన్నారు. కశిరెడ్డి వీర వెంకన్న (రాజా)కు, కశిరెడ్డి వెంకట సుబ్రహ్మనందం మాత్రమే అసలైన వారసులని స్పష్టం చేశారు. ఈ మేరకు కోర్టు ద్వారా 1944లో సత్యవీరవెంకన్న మాత్రమే డిక్రీ పొందారని, 1981లో పుదుచ్చేరి గెజిట్‌లో యానాం దేవస్థానానికి సంబంధించిన వివరాలు, దాతల వివరాలు పొందుపరిచారన్నారు. వాటిని దేవదాయ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా నిర్ధారణ చేయించి తమ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఆస్తులను, ఇతర దాతలు ఇచ్చిన ఆస్తులను పరిరక్షించి యానాం వెంకన్న దేవస్థానానికి అప్పగించాలని కోరారు. గోదావరి గట్టుపై ఎవరికీ రాయని భూములను సైతం తిరిగి ఇప్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నల్లా వెంకటన్న , దవులూరి సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేస్తున్న ఆర్ ఎ ఓ మునిస్వామి

ప్రభుత్వ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

యానాంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను మంగళవారం ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రభుత్వ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఉన్న పి ఆర్ టి సి కార్యాలయాన్ని, మినీ సివిల్ స్టేషన్ లో ఉన్న రెవెన్యూ శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు.

జగన్ పాలనలో దళితులపై పెరిగిన దాడులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, తుని

ముఖ్యమంత్రి జగన్ పరిపాలనలో రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి అన్నారు. తుని కొండవారిపేట కమ్యూనిటీ హాల్ లో మంగళవారం కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కె.సింహాచలం అధ్యక్షతన కెవిపి ఎస్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల వల్ల దళితులపై దాడులు జరుగుతున్నాయని జాతీయ క్రైం నేర రిపోర్ట్ తెలుపుతోందని చెప్పారు. దళిత, గిరిజన, ప్రజాసంఘాల చేసిన పోరాట ఫలితంగా మనువాద మతోన్మాద కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు ఉంది కానీ అదనుకోసం చూస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తూ రిజర్వేషన్లు లేకుండా చేస్తున్నారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మేం అమలు చెయ్యమని మనుస్మృతిని అమలు చేస్తామని చెబుతూ రాజ్యాంగాన్ని కాల్చివేస్తున్నారన్నారు. మోడీ చెప్పుచేతల్లో వైసిపి ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. నూతన విద్యా విధానం అములకు బిజెపి పాలిత రాష్ట్రాలు వెనుకాడితే వైసిపి ప్రభుత్వం దాన్ని ముందుగా అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుకారుస్తోందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చెయ్యడం లేదని బాధితులకు రక్షణ కల్పించాల్సిన అధికార పక్షం ముద్దాయిలను కాపాడటానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. హత్య ఘటనలో బెయిల్ తెచ్చుకుని బహిరంగ సభలకు సిద్ధమవుతున్న ఎంఎల్‌సి అనంతబాబుకు బహిరంగ సభలకు పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాల్యాద్రి

ఎస్,సి ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టంలో బెయిల్‌కి అవకాశం లేని సందర్భంలో కూడ 41 సిఆర్‌పిసి కింద బెయిల్ ఇస్తున్నార న్నారు. 1998 డిఎస్‌సి పోస్టుల నియామకాల్లో రాజ్యాంగ బద్ధంగా రావలసిన రిజర్వేషన్లను అమలు చెయ్యని ఘనత జగన్ కే దగ్గుతుందన్నారు. అధికార పక్షానికి చెందిన నాయకులు ఓటర్లపై సైతం దాడులకు దిగుతున్నారన్నారు. దీనికి ఉదాహరణ బాపట్ల జిల్లా యద్దనపూడి మాదిగలపై జరిగిన దాడి అన్నారు. దళితులు పెట్టిన కేసు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి దళితులను అరెస్ట్ చేసి జైలు పాలు చేశారన్నారు. కేంద్ర విధా నాలను రాష్ట్రం అనుసరిస్తోంది తప్ప ప్రతిఘటించడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జూన్, జూలై నెలల్లో దళిత రక్షణ యాత్రలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కె.లోవరాజు, జి.రాము, వి.చక్రధర్, ఎన్.లక్ష్మణ్ పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బంగారమ్మ గుడి వీధిలో మంగళవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు పార్టీల కతీతంగా అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆరేళ్ల వీర రాఘవ,ఆకుల కష్ణ బాపూజీ,పప్పల దుర్గారావు,కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, వైసిపి నాయకులు ముప్పన వీర్రాజు

ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న దొరబాబు

డిహెచ్‌టిటి డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కాకినాడ

మూడేళ్ల కాలపరిమితి గల హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ (డీహెచ్‌టిటి) డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి జిల్లా వెంకటగిరిలోని శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ఒఎస్‌డి జి.వెంకటరామ్ మంగళవారం ఓ ప్రకటన తెలిపారు. కోర్సులో ప్రవేశానికి పదో తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, వయసు 2023, జులై ఒకటో తేదీ నాటికి బిసి జనరల్ కేటగిరీ అభ్యర్థులకు 15-23 ఏళ్లు, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు 15-25 ఏళ్లుగా వయసు పరిమితి ఉండాలని తెలిపారు. జూన్ 26వ తేదీలోగా దరఖాస్తులు సమర్పిం చాలని సూచించారు. దరఖాస్తు పొందడానికి, పూర్తి వివరాలకు www.iihtvgr.com వెబ్‌సైట్‌ను సదర్శించాలని, అవసరమైతే 08625-295003, 9399936872, 9866169908, 9010243054 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సామర్లకోటలో దేశనాయకుల విగ్రహాలకు నివాళులర్పిస్తున్న నూతన ఎంపిడిఒలు

పెద్దాపురంలో ఎల్‌డిఒ ప్రసాద్ అభినందిస్తున్న నూతన ఎంపిడిఒలు

దేశ నాయకుల స్ఫూర్తితో పని చేయాలి

నూతన ఎంపిడిఒలకు శిక్షణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

నూతనంగా విధులు చేపట్టబోయే ఎంపిడిఒలు దేశ నాయకులను ఆదర్శంగా తీసుకుని విధి నిర్వహణ చేపట్టాలని, సామాన్యుల సంక్షేమం దృష్ట్యా సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించుకోవాలని సామర్లకోట ఎంపిడిఒ డి శ్రీలలిత పిలుపునిచ్చారు. సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న 34 మంది ఎంపిడిఒలకు పరిపాలన శిక్షణలో భాగంగా మంగళ వారం సామర్లకోట ఎంపిడిఒ కార్యాలయంలో సంక్షేమ పథకాల అమలు, పరిపాలనా పరపమైన అంశాలపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తొలుత కార్యాలయం ఆవరణలోవున్న మహాత్మాగాంధీ, డాక్టర్ బి అంబేద్కర్ తదితర దేశ నాయకుల విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన 34మంది ఎంపిడిఒలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దాపురం** సామర్లకోట టిటిసిలో శిక్షణ పొందుతున్న 34మంది ఎంపిడిఒనిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా మంగళవారం స్థానిక రామారావుపేటలోని డివిజనల్ డెవలప్మెంట్ అభివద్ధి అధికారి కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. డి ఎల్ డి ఓ కె ఎన్ వి ప్రసాద్ ఈ నూతన ఎంపీడీవోలకు పాలనాపరమైన అంశాలపై, సంక్షేమ పథకాల అమలు, సంబంధించిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

క్రికెట్ క్రీడాకరులతో వాకర్స్ క్లబ్ సభ్యులు

ఉప్పాడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉప్పాడ జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌ను వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు చూడిశెట్టి సతీష్, అధ్యక్షులు కొవ్వూరి విజయ్ కుమార్ మంగళవారం టాస్ వేసి కొత్తపేట, వివర్స్ కాలనీ క్రికెట్ జట్ల మధతో ఆటను ప్రారంభించారు ఐదు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో ఉప్పాడ, కొత్తపల్లి, ఎండపల్లి, అమీనాబాద్, తదితర గ్రామాలకు చెందిన జట్లు ఆడనున్నట్లు తెలిపారు అనంతరం వాకర్స్ క్లబ్ సభ్యులు పిల్లలకు పౌష్టిక ఆహా రాన్ని అందించారు కార్యక్రమంలో వాకర్స్ కార్తీక్, జగన్నాథం, ఓం నమశ్శివాయ పాల్గొన్నారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 138 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,

…......DISPUTANT

VERSUS

Mr. Vudugu Baskar Rao, & 2 Others

To

Opponent No.1. Vudugu Bhaskar Rao, S/o. Veeraiah, Age: 51 years, Occ: TSRTC, Driver, Manuguru, Staff No. 326717, R/o. H.No. 6-154/1, Tekulaboru Village, Kunavaram Mandal, East Godavari District.

Opponent No.2. Purushotham Madhu, S/o. Venkateswarlu, Age: 52 years, Occ: TSRTC Driver, Manuguru, Staff No. 827176, R/o. Muthyalamma Nagar, Samitha Singaram, Manuguru(M), Bhadradri Kothagudem District.

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 58,014=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 401 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Khammam District, Represented by its Branch Manager Cum Foreman,

…......DISPUTANT

VERSUS

Mr. Narukuti Kalyan Kumar, & 4 Others

To

Opponent No.2. Tusti Sree Ramulu, S/o. Bhadraiah, Age:39 Years, Occ:Head Canistable, BGangaram, Emp.Id: 046748, H.No: 2-44, Jaggavaram Village, Kunavaram Mandal, East Godavari Dist: 507121.

Opponent No.3. Katram Chellanna Dora, S/o. Raja Rao, Age:38 Years, Occ:Police Canistable, A.P.S.P,6th Betaliam, Mnagalagiri, R/o.H.No: 2-18, Nasrapuram Village, Dorachinthalapalem, East Godavari Dist: 533288.

......OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 48,350=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 06-06-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

దంతవ్యాధులపై వివరిస్తున్న డాక్టర్ సువర్ణరాజు... స్థూలకాయంపై వివరిస్తున్న డైటీషియనఖ్ పార్థసారథి

చిగుళ్ల వ్యాధి, ఊబకాయాలపై అశ్రద్ధ తగదు

వాకర్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ సువర్ణ రాజు దంతాల పరిరక్షణపై, పోషకాహార నిపుణులు పి.పార్థసారథి ఉబకాయంపై మంగళవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. టెన్టిస్ట్ సువర్ణరాజు మాట్లాడుతూ చిగుళ్ల వ్యాధి ప్రారంభంలో ప్రభావం చూపకపోయినా క్రమేపీ వ్యాధి తీవ్రత పెరిగే కొద్దీ చిగుళ్లలో వాపులు వచ్చి రక్తం, చీము కారడంతో పాటు పంటికి పంటికి మధ్య ఖాళీలు ఏర్పడతాయని అన్నారు. చివరకు దంతాలు ఊడిపోయే అవకాశం ఉందన్నారు. రోజు ఉదయం, రాత్రి పడుకునే ముందు దంతాలను శుభ్రపరచాలని డాక్టర్ సువర్ణ రాజు తెలిపారు.

పోషకాహార నిపుణులు పి.పార్థసారథి మాట్లాడుతూ నేటి బాలలు అధిక కేలరీలు గల జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడంతో ఊబకాయం బారిన పడుతున్నారని అన్నారు. దీన్ని అధిగమించడానికి పిల్లలకు ఆటల ద్వారా శారీరక శ్రమ కల్పించాలని, కొవ్వు పదార్థాలను పరిమితంగా ఇవ్వాలన్నారు. చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లు అలవరచాలని ఇందుకుగాను ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ముఖ్యంగా తల్లులకు అవగాహన కల్పించాలని పార్థసారథి తెలిపారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఐ నాయకుడు కుటుంబరావుకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

బిఎస్ఐ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కుటుంబరావు నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ ఆధ్వర్యంలో కుటుంబరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, విశ్రాంత జెడి. పెట్ల సూర్యనారాయణ రాజు, సర్పంచులు ముద్దన వెంకట శివరామ ప్రసాద్, రెడ్డి అరుణ సుహాసిని దేవి, వెంటపల్లి నూకరాజు, పేర్ని ఆదినారాయణమూర్తి, దున్న రాంబాబు, రెడ్డి నాగేశ్వరరావు, కూరాటి శ్రీకృష్ణ, దడాల సువర్ణలత, ప్రసన్న, కావూరి వెంకటేశ్వర్లు, సీలం గోపాలకృష్ణ, సబ్బతి రామకృష్ణ, కుడిపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబరావును సత్కరిస్తున్న దృశ్యం

ఘనంగా సర్పంచ్ రత్నప్రసన్న పుట్టినరోజు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కరాటం రత్న ప్రసన్న పుట్టినరోజు వేడుకలు రెడ్డిపల్లి, పెదగాడవల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనూరాధ, ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప, తండ్రి నిమ్మకాయల శ్రీరామారావు, భర్త కరాటం ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి కె.సత్తిబాబు, శ్రీవెంకటేశ్వరా డిగ్రీ కళాశాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు సర్పంచ్ రత్న ప్రసన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వృద్దులు, వికలాంగులకు పండ్లు, నగదు, చీరలు సర్పంచ్ అందజేశారు.

పండ్లు, చీరలు అందజేస్తున్న సర్పంచ్ రత్నప్రసన్న

విద్యుత్ సమస్యలతో అవస్థలు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేటలో విద్యుత్తు సమస్యలతో వినియోగదారులు అవస్థలు ఎదుర్కొంటున్నారని తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను టిడిపి నాయకల కోరారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. కాలువలో పూడిక తీత మొదలుపెట్టలేదని అలాగే, ఆసుపత్రిలో వైద్యులు కొరత రోజు రోజుకి పెరుగుతోంది గాని నేటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. సమస్యలను పార్టీ దృష్టికి వెళ్లాలని కోరారు. సమావేశంలో కంఠంశెట్టి శ్రీను, ధర్నాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, బూసి భాస్కరరావు బీరా ఇషాక్ కముజు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-మండపేట

ప్రజా సంక్షేమమే వైసిపిప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం ఏడిదలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం పాటు పడుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పసుమర్తి నాగబాబు, గ్రామ కమిటీ అధ్య క్షుడు పలివెల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం

జగనన్న కాలనీలో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం శివారు జగనన్న కాలనీ వాసుల సౌకర్యార్థం నాన్ ఒటిఎస్ నిధులు రూ.20 లక్షలతో మెటల్ రోడ్డును నిర్మిస్తున్నారు. సుమారు కి.మీ మేర నిర్మిస్తున్న ఈ రోడ్డు కాలనీ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని మండల అభి వృద్ధి అధికారి ఐదం రాజు తెలిపారు. త్వరగా రోడ్డు పనులు పూర్తి చేస్తామని అన్నారు. కాలనీ కోసం రోడ్డు నిర్మిస్తూ ఉం డడ ంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

In The Court Of The Senior Civil Judge :: Bhimavaram
I.A.No.1363/2022 in O.S.No. 87/2022

Between:

M/s. R&N Sea Foods, Represented by one of the Managing Partners, Sri Alapati Tulasi Venkata Ramana, Bhimavaram-2, W.G.Dist., A.P.

...Petitioner /Plaintiff

AND

Sainedi Srikanth

...Respondent /Defendant

Name and Address of the Defendant:

Sainedi Srikanth, S/o. Srinivasa Rao @ Venkateswara Rao, Builder, D.No. 3-16-195, Flat No.103 Indra Prstha Udhisara Apartments, Sri Vidya Colony Venkat Nager, Kakinada City, Kakinada Urban Mandal, East Godavari District Presently changed as Kakinada District A.P. Cell No.92933 34444.

పై నెంబరు దావాలో ఐ.ఎ.1363/2022లో మీరు రెస్పాండెంటు అయ్యివుండి కోర్టు వారు జారీ చేసిన నోటీసులు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన **ది.26-06-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున కోర్టు వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురు.

VUNDAVALLI SATYANARAYANA MURTHY
Bhimavaram, Advocate for Plaintiff,
14-5-23. Bhimavaram-1.

In the Court of the Honourable Senior Civil Judge, Pithapuram
E.P. No. 12/2023 in O.S. No. 2/2019

Between:

Chavvakula Jankiram

...Decree Holder

AND

Gedela Sriramulu

...Judgement Debtor

To:

Gedela Sriramulu, S/o. Veerraju, Business, D.No. 3-19, Near Rasmalayam, Virava, Pithapuram Mandalam. ***...JDr***

పై నెంబరు అమలు గ్రంథములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 14-6-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9849715132

In The Court Of The Senior Civil Judge :: Bhimavaram
O.S.No. 87/2022

Between:

M/s. R&N Sea Foods, Represented by one of the Managing Partners, Sri Alapati Tulasi Venkata Ramana, Bhimavaram-2, W.G.Dist., A.P. ***...Plaintiff***

AND

Sainedi Srikanth ***...Defendant***

Name and Address of the Defendant:

Sainedi Srikanth, S/o. Srinivasa Rao @ Venkateswara Rao, Builder, D.No. 3-16-195, Flat No.103 Indra Prstha Udhisara Apartments, Sri Vidya Colony Venkat Nager, Kakinada City, Kakinada Urban Mandal, East Godavari District Presently changed as Kakinada District A.P. Cell No.92933 34444.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయ్యివుండి కోర్టు వారు జారీ చేసిన సమన్లు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన **ది.26-06-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున కోర్టు వారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుదురు.

VUNDAVALLI SATYANARAYANA MURTHY
Bhimavaram, Advocate for Plaintiff,
14-5-23. Bhimavaram-1.